# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 29 మార్చి, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : రేషన్ పెంపు, నిత్యావసరాల పంపిణీ, పెన్షన్ అమౌంట్ పెంపు గురించి...**

**ఆర్యా!**

కరోనా నేపథ్యంలో లాక్‌డౌన్ వలన ఉపాధి లేక పేదలు ఇబ్బందుల్లో ఉన్నారు. రేషన్, పెన్షన్‌ను పెంచుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మీరు కొన్ని చర్యలు ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చర్యలు అవసరాలకు సరిపడవు. రేషన్ కోసం వెళ్ళిన ప్రజలకు నిరాశే ఎదురయ్యింది. అదనపు రేషన్ ఇవ్వలేదు. కావున పున:పరిశీలించి మరింత సహాయం ప్రకటించాలి.

**(1)** పేదలందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 5 కేజీలతో కలిపి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 10 కెజిల చొప్పున బియ్యం ఉచితంగా ఇవ్వాలి. కందిపప్పుతోపాటు పామాయిల్, ఉల్లిపాయలు, చింతపండు లాంటివి ఇవ్వాలి.

**(2)** రద్దు చేసిన కార్డుదారులకు అలాగే కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న వారికి రేషన్ అందించాలి.

**(3)** రైతు బజార్‌లలో కూరగాయలతోపాటు పండ్లు, బియ్యం, ఉల్లిపాయలు, కందిపప్పు, పామాయిల్ లాంటివి సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

**(4)** వృద్ధాప్య, వితంతు, వికలాంగులతోపాటు అన్ని రకాల పెన్షన్ దారులకు కేంద్రం ప్రకటించిన వెయ్యి రూపాయలతో కలిపి రూ. 3,250/–లు ఇవ్వాలి. రెండు మాసాల పెన్షన్ ముందుగా అందించాలి.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి